

# నవశకాన్ని లిఖించిన యోధుడు

- **చరిత్ర గతిని మార్చి నవశకాన్ని లిఖించి..**
- **వైఎస్ జగన్ పాలనకు నేటితో ఏడాది**
- **అన్ని వర్గాలకు బాసటగా నిలిచిన సర్కారు**
- **విద్య, వ్యవసాయం, వైద్య, ఆరోగ్య రంగాలకు పెద్దపీట**
- **అన్ని రంగాల్లోనూ మహిళలకు అందలం**
- **దేశానికే ఆదర్శంగా 'దిశ' చట్టం రూపకల్పన**
- **విప్లవాత్మక చట్టాలు, నిర్ణయాలతో కొత్త పంథా అవినీతిపై యుద్ధం.. మద్య నియంత్రణ దిశగా అడుగులు**
- **టెండర్ల వ్యవస్థలో చరిత్రాత్మక సంస్కరణలకు శ్రీకారం "జగన్ అనే నేను.." అభిమాన జనం.. జయజయధ్వానాల మధ్య ఆ మాట వినిపించి సరిగ్గా సంవత్సరమయ్యింది. ప్రమాణస్వీకారం నాడు ప్రారంభమైన సంక్షేమ రథం విరామంలేకుండా పరుగులు తీస్తోంది. పేదల కోసం రెండడుగులు ముందుకే వేస్తున్నాడని అడుగడుగునా నిరూపితమయ్యింది. అనుభవజ్ఞులను మించిన 'మంచి ముఖ్యమంత్రి' అంటూ దేశమంతా కితాబులిచ్చింది. పథకాల అమలులోనే కాదు పాలనలోనూ ఓ కొత్త శైలి.. ప్రతి అడుగులో ఓ కొత్త ఒరవడి...**
- **నేటి కంటే రేపు బావుండటాన్ని.. అభివృద్ధి అంటాం. ప్రతి పేదవాడి ఇంట్లో నుంచి ఒక ఇంజనీరో, ఒక డాక్టరో, ఒక కలెక్టరో వచ్చినప్పుడే వారు పేదరికం నుంచి బయటపడినట్లు, అభివృద్ధి చెందినట్లు లెక్క. ఈ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తొలి ఏడాదిలోనే బలంగా అడుగులు ముందుకు వేశారు. అన్ని వర్గాల వారికి భరోసా ఇచ్చేలా రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం.**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఏడాది పాలనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సంతకం చేశారు. ఏడాది పాలనలో వినూత్న, విప్లవాత్మక నిర్ణయాలకు శ్రీకారం చుట్టడం ద్వారా చరిత్ర గతిని మార్చారు. ప్రతి గడపకు ప్రభుత్వ సేవలను తీసుకెళ్లిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఎన్నికల్లో తనపై అత్యధిక శాతం ప్రజల్లో వ్యక్తమైన విశ్వాసం మరింతగా పెంపొందించేలా.. అత్యల్ప శాతం ప్రజల్లో వ్యక్తమైన అనుమానాలను నివృత్తి చేసేలా.. అన్ని వర్గాల ప్రజలు సగర్వంగా తలెత్తుకునేలా ఏడాది పాలన జనరంజకంగా సాగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్‌లను రూ.2,250కి పెంచుతూ మొదటి సంతకం చేసి 'ఎన్నికల మేనిఫెస్టో' అమల్లో తొలి అడుగే బలంగా వేశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా.. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ 25 మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సరి కొత్త చరిత్రను లిఖించారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సూచిక(ఇండెక్స్)గా నిర్దేశించుకున్న వైఎస్ జగన్.. అన్ని రంగాల్లోనూ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

**నాణ్యమైన విద్య నుంచి ఉపాధి దాకా..**

- విద్యార్థులకు బంగారు భవిత కోసం విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణల అమలుకు నడుం బిగించారు. పిల్లలందరినీ బడులకు పంపేలా తల్లులకు ఆర్థికంగా ఊతమిచ్చేలా 'అమ్మ ఒడి' కింద రూ.15 వేలు అందజేయడంతోపాటు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 'నాడు-నేడు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.
- పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు తదితరాలు సమకూర్చేలా 'విద్యా కానుక'.. ఉన్నత చదువులను నిరుపేద విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్ చేయడానికి 'విద్యా దీవెన'.. ఉన్నత చదువులు చదివే విద్యార్థుల వసతి, హాస్టల్ ఖర్చుల కోసం 'వసతి దీవెన' పథకాలు ప్రారంభించారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి పరీక్షలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ అమలులో భాగంగా తొలి ఏడాదే గ్రామ సచివాలయాల్లో 1.34 లక్షల మంది ఉద్యోగులను, 2.75 లక్షల మందిని వలంటీర్లుగా నియమించారు.
- పరిశ్రమల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం చేసి- ఉపాధికి ఢోకా లేకుండా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం నుంచి ఉపాధికి భరోసా కల్పించేలా సంస్కరణలను అమలు చేస్తూ విద్యారంగంలో సరి కొత్త చరిత్ర సృష్టించారని విద్యావేత్తలు అభినందిస్తున్నారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

- వైద్యం కోసం పేదలు అప్పుల పాలు కాకూడదన్నది సీఎం వైఎస్ జగన్ అభిలాష. ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి 'నాడు-నేడు'కు శ్రీకారం చుట్టారు.

డాక్టర్లు, నర్సులు తదితర ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశించారు. ఏడాదికి రూ.5 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారందరినీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చారు. వైద్య చికిత్స వ్యయం రూ.వెయ్యి దాటితే.. వాటిని ఆరోగ్యశ్రీ కింద చెల్లింపులు చేయాలని నిర్ణయించారు. ఆరోగ్యానికి భరోసా కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి బాటలు వేశారంటూ వైద్య నిపుణులు, సామాజికవేత్తలు అభినందిస్తున్నారు.

- మద్యపాన నియంత్రణ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారని.. ఇప్పటికే బెల్ట్ షాపులు మూతపడ్డాయని.. మద్యం దుకాణాల సంఖ్య గణనీయంగా తగ్గించారని.. మద్యం సీసాను ముట్టుకోవాలంటేనే షాక్ కొట్టేలా ధరలు పెంచారని, ఇది ప్రజల జీవన ప్రమాణాలపై గణనీయమైన ప్రభావం చూపుతోందని సామాజికవేత్తలు విశ్లేషిస్తున్నారు.
- విదేశాల నుంచి వచ్చిన వారిని క్వారంటైన్‌లో ఉంచి, వైద్య సేవలు అందించడం.. ఎక్కువ పరీక్షలు చేయడం ద్వారా బాధితులను గుర్తించి ఆసుపత్రుల్లో చికిత్స అందించడం ద్వారా కరోనా వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేయడంలో సీఎం వైఎస్ జగన్ విజయం సాధించారని వైద్య నిపుణులు ప్రశంసిస్తున్నారు.

**మేనిఫెస్టోకు సిసలైన నిర్వచనం**

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 341 రోజులపాటు 3,648 కిలోమీటర్ల మేర నిర్వహించిన పాదయాత్ర ద్వారా కష్టాల్లో ఉన్న ప్రజలకు 'నేను విన్నాను.. నేను ఉన్నాను' అని భరోసా ఇస్తూ ఇచ్చిన హామీలనే ఎన్నికల మేనిఫెస్టోగా ప్రకటించిన వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ 50 శాతం ఓట్లతో.. 86 శాతం శాసనసభ.. 92 శాతం లోక్‌సభ స్థానాలను దక్కించుకుని చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.
- ప్రజలు తనపై పెట్టుకున్న విశ్వాసాన్ని.. మరింతగా పెంపొందించేలా అధికారం చేపట్టాక తొలి ఏడాదిలోనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 90 శాతానికిపైగా అమలు చేయడం ద్వారా వైఎస్ జగన్.. ప్రజాస్వామ్య చరిత్రలో సరికొత్త అధ్యాయానికి తెర తీశారని రాజకీయ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.
- టీడీపీ సర్కార్ చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, లాక్ డౌన్ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయినప్పటికీ, సంక్షేమ పథకాల అమలుకు బ్రేక్ వేయకుండా.. నిధులు విడుదల చేయడాన్ని బట్టి చూస్తే సామాజిక భద్రతకు సీఎం జగన్ ఎంత ప్రాముఖ్యతను ఇస్తున్నారన్నది విశదమవుతుందని సామాజిక వేత్తలు స్పష్టం చేస్తున్నారు.
- నామినేటెడ్ పదవులు, పనుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకంగా చట్టం తీసుకొచ్చారు. మహిళల భద్రత కోసం దేశం యావత్తు మనవైపు చూసేలా 'దిశ' చట్టం చేశారు.

**పండగలా వ్యవసాయం**

- పెట్టుబడులకు రైతులు ఇబ్బందులు పడకుండా 'రైతు భరోసా' కింద ఏటా రూ.13,500ను ప్రభుత్వం అందజేస్తోంది. రాయితీపై విత్తనాలు, ఎరువులను సరఫరా చేస్తోంది. వ్యవసాయ సహాయకుల ద్వారా పంటల సాగులో సలహాలను అందజేస్తోంది.
- పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం సర్కారే కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారులు కనీస మద్దతు ధర మేరకు పంటలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడి నుంచి పంట కొనుగోలు వరకూ.. రైతుకు ప్రభుత్వం దన్నుగా నిలుస్తుండటంతో వ్యవసాయం పండగలా మారిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రశంసిస్తున్నారు.

**సుపరిపాలన.. పారదర్శకత..**

- సుపరిపాలన అందించడానికి విప్లవాత్మక సంస్కరణలకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడం కోసం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.
- టీడీపీ సర్కార్ ఇంజనీరింగ్ పనుల్లో పాల్పడిన అక్రమాలను ప్రక్షాళన చేసి.. వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించడం ద్వారా తొలి ఏడాదిలోనే రూ.2,080 కోట్లను ఖజానాకు మిగిల్చారు.

**సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు**

- రాష్ట్రంలో ఎన్నడూ లేని రీతిలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా, నాగావళి నదీ జలాలను ఆయకట్టుకు అందించడంలో సర్కార్ విజయవంతమైంది.
- ఖరీఫ్‌లో కోటి ఎకరాలకు.. రబీలో 20.77 లక్షల ఎకరాలకు నీళ్లందించడం వల్ల రికార్డు స్థాయిలో దిగుబడులు రావడంతో రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.
- రాష్ట్రాన్ని సుభిక్షం చేయడానికి దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన పోలవరంతోపాటు ఇతర ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడం.. నదీ వరద జలాలను ఒడిసి పట్టి బంజరు భూములను సుభిక్షం చేసి.. రాష్ట్రానికి అన్నపూర్ణగా ఉన్న నామధేయానికి సార్థకత చేకూర్చడం కోసం పంచశీల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.
- పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. తొలి ఏడాదిలోనే 39 భారీ, మధ్యతరహా పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించేలా చేశారు. దీనివల్ల 34,822 మందికి ఉపాధి దొరికింది. కొత్తగా ఏడాదిలో 13,122 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వీటి వల్ల రూ.2503 కోట్ల పెట్టుబడితో 63,897 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. ఏడాది పాలనపై నిజాయితీగా సమీక్ష

ఏడాది పాలనపై గత ఐదు రోజులుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితీగా సమీక్షించుకున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబులా నేల విడిచి సాము చేయలేదన్నారు. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టోలోని హామీలు దాదాపు పూర్తి చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన వారికి చేసిన మంచి పనులు, సంక్షేమ పథకాలు తెలియజేసి నిజాయితీగా, వినమ్రతతో సలహాలు సూచనలు తీసుకున్నారని వివరించారు. ఏడాది కాలంలో సీఎం వైఎస్ జగన్ పూర్తిగా పని మీదే దృష్టి పెట్టారని చెప్పారు. సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను విడుదల చేసి కొత్త ఒరవడికి పునాదులు వేశారన్నారు. వీటి అమలును పటిష్టం చేసుకుంటూ నీటిపారుదల, పారిశ్రామికరంగం, విద్యా వైద్య రంగాల్లో మౌలికసదుపాయాల కల్పనతో దేశంలోనే నంబర్ 1 చేసే దిశలో అడుగులేస్తున్నారని చెప్పారు.


## వైస్సార్సీపీ ప్రభుత్వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
ప్రభుత్వఉద్యోగుల పరస్పర సహాయ
సహకార గృహనిర్మాణ సంఘం
లిమిటెడ్
విజయవాడ
0866-2452129

రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ఫౌండర్ ప్రెసిడెంట్ చి. రమేష్
మంగళగిరి
9182155644

శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

ప్రైమ్ లివింగ్
మంగళగిరి
99486 08555

ఎఫ్ట్రానిక్స్
స్మార్ట్ సొల్యూషన్స్
విజయవాడ
0866 246 6675

నోవొటెల్ హోటల్స్ & రిసార్ట్స్
విజయవాడ
7799741004

అరవింద స్కూల్
వేర్ ఎవెర్రీ చైల్డ్ ఈస్ స్పెషల్
మంగళగిరి
08645-246878

లక్ష్మి సారీస్
పాట్లబత్తుని శ్రీకాంత్
మంగళగిరి
08645-234002

అనిల్ చక్రవర్తి & కో
ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
77899 98999

ఐవిస్
ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
అలటశీపఅజఅం.అవ్
040-40038590

జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్
టెక్నికల్ అసోసియేషన్ (ఏటీఏ)
విజయవాడ
9394139239
8143444459

ది నూతక్కి ప్రాథమిక వ్యవసాయ
సహకార పరపతి సంఘం
లిమిటెడ్
సిహెచ్. చంద్రశేఖర రెడ్డి
08645-275239

94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం:2015 Postal Regd No: GTR/84/2019-21

ATA - Atomobile technicians associan, Vijayawada extends warm greetings to the Hon'ble Chief Minister Y.S.Jaganmohan Reddy on his 1st year of Governance,
▶ Babji Rajanala, President ATA
9394139239

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Show your loyalty to your LEADER !
Flash your presence in Style ! !
Buy domains to promote your
LEADER
JAGAN4AP.COM
JAGAN4AP.ORG
Contact with quote :
domainregistry.india@gmail.com
(Minimum offer $5000 each, discount if you buy both)

అమరావతి(Amaravati) సంపుటి(Vol):5, సంచిక(Issue):32, పేజీలు(Pages):8 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల(Rate):రూ.2.00 సోమవారం 1-ఆదివారం 07, జూన్ 2020


## వినమ్రతతో సలహాలు సూచనలు...



**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పూర్తిగా ప్రజా సంక్షేమం మీదనే ధ్యాసపెట్టారని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అందుకనే దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యంకాని పథకాలను అమలు చేస్తున్నారని ప్రశంసించారు.

'ఏడాది కాలంలో ఏం చేశామో గత ఐదు రోజులుగా సీఎం జగన్ నిజాయితీగా సమీక్షించుకున్నారు. నేలవిడిచి సాముచేయలేదు. అరచేతిలో వైకుంఠాలు చూపలేదు. భ్రమింపచేసే మాటలూ చెప్పలేదు. నిజాయితీగా, నిబద్ధతతో చేసినవాటిని చెప్తూ వినమ్రతతో సలహాలు సూచనలు తీసుకున్నారు. ఏడాది కాలంలో వ్యక్తిగత అవసరాల కోసం వారంపది రోజులు తప్ప పూర్తిగా పనిమీదే తదేక దృష్టి, ధ్యాసపెట్టారు. అందుకనే దేశంలో ఏ రాష్ట్రం చేయనన్ని కార్యక్రమాలు చేపట్టారు. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టో దాదాపుగా పూర్తిచేశారు. సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను విడుదల చేసి పునాదులు వేశారు. వీటి అమలును పటిష్టం చేసుకుంటూ నీటిపారుదల పరంగా, పారిశ్రామికంగా, విద్యా వైద్యరంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో దేశంలోనే నంబర్ వన్ చేసే దిశలో అడుగులేస్తున్నారు.' అని ట్విటర్‌లో పేర్కొన్నారు.

## ఆయనకు ఆత్మశాంతి లేకుండా చేయడమే



**రాజధాని వార్తలు, అమరావతి**: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని టీడీపీ నిర్వహించే మహానాడులో ప్రతి సంవత్సరం ఎన్టీఆర్‌కు భారతరత్న పేరుతో ఆటపట్టించడంపై విమర్శలు గుప్పించారు.

ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో.. 'బతికున్నోళ్లను మభ్యపెట్టడానికి పొగడ్తలతో మునగ చెట్టు ఎక్కించడం చూస్తుంటాం. 25 ఏళ్ళ క్రితం మరణించిన ఎన్టీఆర్‌ను భారతరత్న పేరుతో ఆటపట్టించడం ఆయనకు ఆత్మశాంతి లేకుండా చేయడమే. ప్రతి ఏటా తీర్మానం చేస్తారు. ప్రధానులు, రాష్ట్రపతులను చేశానని చిటికెలేసే వ్యక్తి ఇలా డ్రామాలాడటం నీచాతినీచం' అంటూ ట్వీట్ చేశారు. కాగా మరో ట్వీట్‌లో.. కరోనా కాలంలో కుట్రలు చేయడం ఎలా... అనే విషయంపై ఎవరైనా మాస్టర్ డిగ్రీ/ షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ఆన్ లైన్ కోర్సులు జూమ్ యాప్ ద్వారా చేయాలనుకుంటే.. మన నెగటివ్ థింకింగ్ పితామహ గడ్డం బాబుని సంప్రదించవచ్చు' అంటూ విజయసాయి రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఆరోగ్య రంగంలో అనేక మార్పులు : సీఎం జగన్




**రాజధాని వార్తలు, అమరావతి :** ఈ ఏడాదికాలంలో ఆరోగ్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పేదవాడికి విద్య, వైద్యం అందుబాటులో ఉండాలనే నిర్ణయాలు తీసుకున్నారని, ఆయన మరణం తర్వాత ఆ రెండూ పేదవాడికి దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 90శాతం నెరవేర్చామని చెప్పారు. మన పాలన-మీ సూచన కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, ఆసుపత్రుల్లో నాడు- నేడుపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, 104.. 108ల ఆధునికీకరణ, వాహనాల సంఖ్య పెంపుపై ఆయన చర్చించారు.

"ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి వర్తింపజేశాం. 1.42 కోట్ల మందిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. 2 వేల జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెస్తూ.. జులై 8 నుంచి మరో 6 జిల్లాలో అమలు చేస్తాం. నవంబర్ 8 నుంచి మిగిలిన జిల్లాల్లో కూడా అమలు చేస్తాం. క్యాన్సర్ రోగాన్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చాం. స్పీచ్ థెరపీని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల కోసం.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో కూడా ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నాం. నెట్‌వర్క్ ఆస్పత్రులకు గత ప్రభుత్వం పెట్టిన ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా చెల్లించా"మని పేర్కొన్నారు.

**నెట్‌వర్క్ ఆస్పత్రులకు గ్రేడింగ్**

నెట్‌వర్క్ ఆస్పత్రులకు గ్రేడింగ్ ఇచ్చాం. బి గ్రేడ్‌లో ఉన్న ఆస్పత్రులు 6 నెలల్లో అన్ని వసతులు సమకూర్చుకోవాలి. 9 రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి పింఛన్ 3వేల నుంచి 10 వేలకు పెంచాం. 1.33 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన ఆరోగ్యశ్రీ కార్డులిచ్చాం. మరో రెండువారాల్లో మిగిలినవారికి కూడా ఆరోగ్యశ్రీ కార్డులిస్తాం. ప్రభుత్వాస్పత్రుల్లో ఇచ్చే మందుల సంఖ్యను 230 నుంచి 500లకు పెంచాం. మందులను కూడా డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా అందిస్తున్నాం. ప్రభుత్వాస్పత్రికి ధైర్యంగా వెళ్లేలా ఆధునికీకరిస్తున్నాం. 70 లక్షల మంది విద్యార్థులకు కంటివెలుగు పరీక్షలు నిర్వహించాం. లక్షా 29వేల విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశాం. రాబోయే రోజుల్లో 46వేల మంది విద్యార్థులకు శస్త్ర చికిత్సలు చేయిస్తాం. రెండో విడతలో అవ్వా, తాతలకు కంటి పరీక్షలు నిర్వహిస్తాం. దివ్యాంగులు సదర్ సర్టిఫికెట్ కోసం గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు.. ఇప్పుడు వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం.

**ఆస్పత్రుల రూపురేఖలు మార్చేలా "నాడు-నేడు"**

ఆస్పత్రుల రూపురేఖలు మార్చేలా "నాడు-నేడు" చేపట్టాం. కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రులను ఆధునీకరిస్తున్నాం. కొత్తగా మరో 16 టీచింగ్ ఆస్పత్రులతోపాటు... ఐటీడీఏ పరిధిలో 7 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. 24 గంటలు వైద్యసహాయం అందుబాటులో ఉండేలా విలేజ్ క్లినిక్‌లు. రూ.2,600 కోట్లతో విలేజ్, వార్డు క్లినిక్‌లు. రూ.671 కోట్లతో పీహెచ్‌సీలను కూడా ఆధునీకరిస్తున్నాం. జులై 1 నుంచి 1060 కొత్త 104, 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తాం. ఆరోగ్య సమస్యలపై 14410పై టెలీమెడిసిన్‌ను అందుబాటులోకి తెచ్చాం. వైద్యులు సూచించే మందులను కూడా డోర్‌డెలివరీ చేసేలా చర్యలు. ఇంటివద్దకే వైద్యం అందించేలా ప్రతి పీహెచ్‌సీకి ఒక బైక్‌ను అందుబాటులో ఉంచుతాం. 9,712 మంది వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని కొత్తగా నియమిస్తున్నాం.

**కరోనా నియంత్రణ చర్యల్లో ఏపీ అగ్రస్థానం**

కరోనా కట్టడికి యుద్ధప్రాతిపదికన అడుగులు వేశాం. 70 రోజుల్లోనే 13 జిల్లాల్లో ల్యాబ్‌లను అందుబాటులోకి తెచ్చాం. రోజుకు 11వేల పరీక్షలు నిర్వహించే సామర్థ్యాన్ని పెంచుకున్నాం. మిలియన్‌కు 6,627 పరీక్షలు చేస్తూ.. దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం. దేశంలో పాజిటివిటీ రేటు 4.71శాతం కాగా.. ఏపీలో 0.97 మాత్రమే. దేశంలో రికవరి రేటు 42.75 శాతం కాగా.. ఏపీలో 65.49 శాతం. దేశంలో మరణాల రేటు 2.86 శాతం కాగా.. ఏపీలో 1.82శాతం. కరోనా నియంత్రణ చర్యల్లో దేశంలోనే మనం అగ్రస్థానంలో ఉన్నాం. కరోనా రోగులను వివక్షతతో చూడాల్సిన అవసరం లేదు. ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్రస్థాయిలో 5 కోవిడ్ ఆస్పత్రులను ఏర్పాటు చేశాం. 65 జిల్లాస్థాయి ఆస్పత్రులను కూడా అందుబాటులోకి తెచ్చాం.

# మంగళగిరి నియోజకవర్గానికి మహర్దశ

▶ మంగళగిరి పట్టణ సుందరీకరణ కు కృషి

▶ దాదాపు 1500 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం....

▶ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి తో అభివృద్ధి పనులపై సమీక్ష....

▶ ప్రతిపాదించిన పనులకు వచ్చే నెలలో పరిపాలన అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు.

▶ మంగళగిరి,తాడేపల్లి ను మోడల్ మున్సిపాలిటీలుగా అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం


▶ మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో తాగునీరు సరఫరా, రహదారులు, కాలువలు,

**మౌలిక సదుపాయాల కోసం...**

▶ వచ్చే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక .....

▶ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పురపాలకశాఖ అధికారులతో పట్టణ అభివృద్ధికి కావలసిన విధి విధానాలపై సమావేశం...

▶ ఇప్పటికే అభివృద్ధి పనుల్లో భాగంగా గౌతమ్ బుద్ధ రోడ్డు ఆధునీకరణ కోసం పనులు



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 1500 కోట్ల రూపాయలు కేటాయించటం అభినందనీయం. ఇందులో భాగంగా మంగళగిరి తాడేపల్లి పట్టణాలను సుందరీకరణ చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తుండటం హర్షణీయం. మంగళగిరి మున్సిపాలిటీ గా ఏర్పడిన దశాబ్దాల కాలం నుండి మంగళగిరి పట్టణం అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి జరగలేదు. మంగళగిరి పట్టణంలోని 32 వార్డులు అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది వాస్తవానికి దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహుని దివ్య క్షేత్ర ప్రాంతంలో

1. నేటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం లేకపోవడం వలన పట్టణాభివృద్ధి నోచుకోలేక పోయింది వచ్చే నిధులతో పట్టణంలో అన్ని వార్డులలో డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలి

2) అన్ని వార్డుల్లో సైడు కాలువలు నిర్మించి మురుగునీరు బయటకు వెళ్ళినట్టుగా ఏర్పాటు చేయాలి

3) రాబోయే 30 సంవత్సరాలకు పట్టణ జనాభాకు సరిపడా మరో మంచి నీటి ట్యాంకులు నిర్మించాలి

4) పట్టణములో రోడ్లు విస్తరణ చేపట్టాలి. మిద్దె సెంటర్ నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు రోడ్లు వెడల్పు చేయాలి పట్టణాన్ని సుందరీకరణ చేయాలి. అలాగే ఆర్ ఆర్ బి బంగ్లా వద్ద నుండి ఎర్ర చెరువు వరకు రోడ్లు విస్తరణ చేపట్టాలి

5) మంగళగిరిలో చేనేత పార్కు ఏర్పాటు చేయాలి

6) నిడమర్రు రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడేలా కార్యక్రమం చేపట్టాలి

7) మంగళగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రి గా తీర్చిదిద్దాలి వైద్యులను నియమించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

8) ప్రకాశం బ్యారేజ్ వైపు రాకపోకలకు ప్రజల సౌకర్యార్థం మినీ బస్సులను ఏర్పాటు చేయాలి

9) మంగళగిరి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి రానున్న వందల కోట్ల నిధుల విషయంలో ఖర్చు చేసేందుకు ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలి

దేవాలయ భూములను ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి. కొత్తపేట భగత్ సింగ్ నగర్ గండాలయం పేట ఇందిరా నగర్ ప్రాంతాలలో ఫారెస్ట్ భూములలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు డి ఫారెస్ట్ చేసి ఇ పట్టాలు ఇవ్వాలి. చిన్నపాటి వర్షానికి నీటిలో మునిగి పోతున్న రత్నాల చెరువు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి.

**తాడేపల్లి బకింగ్ హామ్ కాలువ పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే ...**

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నివాసానికి దగ్గరలో గల బకింగ్ హామ్ కాలువ మీద గల వంతెనను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించడం జరిగింది. నేషనల్ హైవే నుండి తాడేపల్లి ఊరిలోకి వెళ్ళడానికి ముఖ్యమైన దారి వంతెన. ఈ వంతెన శిథిలావస్థలో ఉన్నందువలన తక్షణమే మరమ్మత్తులు చేయవల్సిందిగా అధికారులను ఎమ్మెల్యే ఆర్కే కోరారు... సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ వంతెన మరమ్మతులకు కొన్ని నెలల క్రిందట 2 కోట్ల 35 లక్షలు గవర్నమెంట్ జీవో సేంక్షన్ చేయగా వంతెన పరిశీలన 2020 మార్చ్ నెలలో పూర్తి కాగా లోక్డౌన్ కారణంగా మరమ్మత్తుల పనులు మొదలు పెట్టలేదని అన్నారు. తక్షణమే కుదిరినంత త్వరగా వంతెన మరమ్మతుల పనులు మొదలు పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆర్కే కోరారు...

# ఎస్ఆర్ఎం వర్సిటీ - 'ది హిందూ' తో జరిపిన వెబినార్

- **భారతీయ శాస్త్రవేత్తలకు పట్టుదల ఎక్కువ**
- **కోవిడ్ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా ఉంది**
- **శాస్త్ర సాంకేతిక రంగాలకు నిధుల కేటాయింపు పెరగాలి - కోవిడ్ - 19 జాతీయ వెబినార్ లో భారతరత్న సీఎస్ఆర్ రావు**
- **'కోవిడ్ అనంతర భారత్ లో శాస్త్ర సాంకేతిక రంగాలు'**



29ఎస్ఆర్ఎం -01, 02- వెబినార్‌కు హాజరైన భారతరత్న సీఎస్ఆర్ రావుతో ఆన్ లైన్ లో మాట్లాడుతున్న ఎస్ఆర్ఎం ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి నారాయణరావు

**రాజధాని వార్తలు, అమరావతి:** భారతీయ శాస్త్రవేత్తలకు సహజంగానే పరిశోధనల పట్ల పట్టుదల ఎక్కువనీ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఓటమిని సైతం విజయంగా మలుచుకునే సత్తా వీరికుందని ప్రఖ్యాత శాస్త్రవేత్త, భారతరత్న అవార్డు గ్రహీత సీఎస్ఆర్ రావు అన్నారు. కోవిడ్ పరిస్థితుల్ని సమర్థవంతంగా అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలతో ముందుకు సాగడం ఎంతో అవసరమనీ, ఆ దిశగానే భారత్ అడుగులు వేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జాతీయ ఆంగ్ల దినపత్రిక 'ది హిందూ' తో కలిసి శుక్రవారం 'కోవిడ్ అనంతర భారత్ లో శాస్త్ర సాంకేతిక రంగాలు' అన్న అంశంపై ఆన్ లైన్ వెబినార్‌ను నిర్వహించింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ వెబినార్‌కు సీఎస్ఆర్ రావు అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు.

రాబోయే కాలమంతా విద్యార్థులు, ఔత్సాహిక శాస్త్రవేత్తలదే కావడం వల్ల ప్రభుత్వాలు కూడా ఈ రంగాల వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వార్షిక జీడీపీ నుంచి 2 శాతం నిధులను శాస్త్రసాంకేతిక రంగాలకు కేటాయించడం మంచిదని డాక్టర్ సీఎస్ఆర్ రావు అభిప్రాయపడ్డారు. అంతరిక్షం, అణు పరిశోధనల వంటి ప్రాముఖ్యత గల పరిశోధనలతో పాటు ప్రజాజీవితంతో ముడిపడ్డ రంగాలకూ, వాటికి సంబంధించిన కొత్త కొత్త పరిశోధనలకూ నిధుల కేటాయింపు పెరగాలన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అధిగమించి, నీటి యాజమాన్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్ పరిస్థితి మనకు ఎన్నో కొత్త పాఠాలు నేర్పిందని సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్ర కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ అభిప్రాయపడ్డారు. కొత్త పరిశోధనల వైపు శాస్త్రవేత్తల దృష్టి మళ్లిందన్నారు. కోవిడ్ కారణంగా భారతీయ శాస్త్రవేత్తల్లో పట్టుదల, సంఘటితం పెరిగాయన్నారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ పథకం ద్వారా కేంద్రం ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కృషి చేస్తుందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్) డైరెక్టర్ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్, ఎస్‌ఏపీఈఆర్ డైరెక్టర్ డాక్టర్ శశిబాలసింగ్ ప్రభృతులు ప్రధాన ఉపన్యాసకులుగా తగిన సూచనలు అందించారు. వెబినార్ కన్వీనర్ మరియు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావు వెబినారు మోడరేటర్‌గా వ్యవహరించి తన అభిప్రాయాలను వెల్లడించారు. కరోనా వైరస్ కారణంగా సమాజానికి అవసరమైన పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు.

జాతీయ పరిశోధనాల సంస్థలు, విశ్వవిద్యాలయాలు భారత దేశ సమాజానికి అవసరమైన ఉత్పాదనలు మరియు పరిశోధనలు సాగించాలని ప్రొఫెసర్ నారాయణరావు నొక్కి వక్కాణించారు. పరిశ్రమలకు అవసరమైన పరిశోధనా ఫలాలను యూనివర్సిటీలు అందించేందుకు సిద్ధం కావాలని డాక్టర్ నారాయణరావు సూచించారు. ఈ ఆన్లైన్ వెబినార్ లో దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు, యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలకు చెందిన ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, నిపుణులు 2 వేల మందికి పైగా ఆన్లైన్ ద్వారా వెబినార్ లో పాల్గొన్నారు.

For Ayurvedic Consultation
Contact Chintaluru Ayur
Dr. Viswanath
#9393990138

P. Hussain Khan, M.Sc. (NRI Returned)
Editor & Publisher of Rajadhani Vartalu
Location: AP Capital Amaravati
Web:rajadhanivartalu.com
Epaper : rajadhanivartalu.com/epaper.aspx
FB:facebook.com/RajadhaniVartalu
Twitter: twitter.com/RajadhaniV
Youtube: youtube.com/rajadhanivartalu
Email:rajadhanivartalu@gmail.com
Ph / WhatsApp: 94406 62699



: పోరాడవలసింది కరోనా వ్యాధితో, వ్యక్తి తో కాదు :

# వైస్సార్సీపీ నవరత్న పథకాల వివరాలు

## మద్యపాన నిషేధం

- ఆంధ్రప్రదేశ్‌లో దశలవారిగా మద్యపాన నిషేధం
- మధ్యం అమ్మే షాపుల సంఖ్య 33 శాతం తగ్గింపు
- 43 వేలు బెల్టు షాపులు తొలగింపు
- 4380 పర్మిట్ రూంలు పూర్తిగా తొలగింపు
- మధ్యం అమ్మకం వేళలు కుదింపు
- 'ఏపీలో 2024 నాటికి వైన్ షాపులు ఉండవు.. స్టార్ హొటల్స్‌కే పరిమితం'

**ఏపీలో సంపూర మద్య నిషేధం దిశగా మరో విప్లవాత్మక అడుగు: కొత్త శాఖ –**

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా వైఎస్ జగన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన అనంతరం రాష్ట్రంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనే విషయాన్ని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. అక్రమ మద్యం ప్రవాహంలా ముంచెత్తే ప్రమాదం ఉందని భావిస్తోంది. అలాంటి పరిస్థితులు ఖచ్చితంగా తలెత్తి తీరుతాయనే నిర్ణయానికి వచ్చింది. అక్రమ మద్యం విక్రయాన్ని నిరోధించడం, అక్రమ మద్యం తయారీని అరికట్టడానికి విప్లవాత్మక చర్యలను తీసుకుంది.

**స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరుతో..** సంపూర్ణ మద్యపానం నిషేదాన్ని అమల్లోకి తీసుకొచ్చిన తరువాత అక్రమ మద్యాన్ని అరికట్టడానికి ప్రత్యేకంగా ఓ శాఖను ఏర్పాటు చేసింది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరుతో కొత్త శాఖను సృష్టించింది ఈ మేరకు రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్ భార్గవ ఉత్తర్వులను జారీ చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి సరిహద్దులను దాటుకుని రాష్ట్రంలోనికి ప్రవేశించే అక్రమ మద్యాన్ని నిరోధించడం, రాష్ట్రం లోపన అక్రమ మద్యం తయారీని అణచివేయడం, మద్యం తయారీదారులపై ఉక్కుపాదాన్ని మోపడం వంటి చర్యలను ఈ కొత్తశాఖకు అప్పగించింది.

**ఆరువేల మందికి పైగా..**

ఈ కొత్త శాఖలో ఆరువేల మందికి పైగా ఉద్యోగులను నియమించింది. మంజూరైన పోస్టులు, అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, డ్రైవర్లు.. ఇలా మొత్తం 6274 మంది ఉద్యోగులు ఈ శాఖలో పనిచేస్తారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని కూడా ఈ శాఖకు కేటాయించారు. 70:20 నిష్పత్తిలో ఉద్యోగులు.. ప్రారంభంలో డెప్యుటేషన్‌తోనే ఉద్యోగులను కేటాయిస్తారని అంటున్నారు. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ డిస్టిలేషన్ బేవరేజ్ కార్పొరేషన్ నుంచి 70 శాతం, ఎక్సైజ్ శాఖ నుంచి 30 శాతం ఉద్యోగులను ఈ బ్యూరోకు బదలాయింంచింది. భవిష్యత్తులో కూడా 70:30 నిష్పత్తి ప్రకారమే ఉద్యోగులు ఈ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోలో కొనసాగుతారని స్పష్టం చేసింది ప్రభుత్వం. ఖాళీలను భర్తీ చేయడానికి కాలానుగుణంగా నోటిఫికేషన్లను జారీ చేస్తామని పేర్కొంది.

**కీలక అధికారాల అప్పగింత..**

అక్రమ ఇసుక తవ్వకాలు కూడా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు పని విభజనను సైతం



కేటాయించింది ప్రభుత్వం. అక్రమ మద్యం తయారీకి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, ఆకస్మిక దాడులను నిర్వహించడం, ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయడం, నిందితులను న్యాయస్థానంలోకి ప్రవేశపెట్టడం, కేసు దర్యాప్తు, ఛార్జిషీట్లను రూపొందించడం, నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్లను కూడా జారీ చేసే అధికారాలను సైతం ప్రభుత్వం ఈ కొత్త శాఖకు బదలాయించింది. సాధారణ పోలీసులకు వర్తించే అన్ని అధికారాలనూ దీనికి అప్పగించింది. అక్రమ ఇసుక తవ్వకాలను కూడా ఈ బ్యూరో పరిధిలోకి తీసుకొచ్చింది.

**మద్యం దుకాణాలను తగ్గిస్తూ..**

సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ఇదివరకే కసరత్తు చేపట్టిన విషయం తెలిసిందే. మద్యం షాపులను తగ్గించింది.

43 వేలు బెల్టు షాపులను ఎత్తేసింది. మద్యం రేట్లను 75 శాతానికి పెంచింది. భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం సహా అన్ని రకాల లిక్కర్ బ్రాండ్లపైనా భారీగా రేట్లను పెంచింది. మద్యాన్ని ముట్టుకుంటేనే షాక్ కొట్టేలా రేట్లను పెంచుతామంటూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాటి ధరలను సవరించింది. దీనితోపాటు– స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను సైతం కార్యాచరణలోకి తీసుకొచ్చింది.

## వైయస్ఆర్ రైతు భరోసా




**రాజధాని వార్తలు, తాడేపల్లి :**

సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులు, అర్హులైన కౌలుదార్లు, సాగుదార్లకు నగదు జమ చేయడం ఇది రెండోసారి. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.13,500 చొప్పున వరుసగా రైతులకు రెండో ఏడాది అందిస్తున్నారు.

ఈసారి దాదాపు 49,43,590కిపైగా రైతు కుటుంబాలకు తొలివిడతగా నేడు రూ.6500 కోట్ల **పెట్టుబడి సాయం** కాగా, తొలివిడత

గత ఏడాది కన్నా ఈసారి లబ్ధి పొందే రైతు కుటుంబాల సంఖ్య 2.74 లక్షలు అధికం.

**సీజన్ ఆరంభంలో అన్నదాతకు ఆర్థిక సాయం..**

- 2019–20 రబీ సీజన్ నుంచి 'వైఎస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్' పథకం అమల్లోకి తెచ్చింది.
- గత ఏడాది రబీలో ఈ పథకం ద్వారా 46.69 లక్షల రైతు కుటుంబాలకు సాయం అందింది.

- **ఎటా రూ. 13500 చొప్పున 5 సంవత్సరాలకు రూ. 67500 పెట్టుబడి సాయం**
- **ఏటా 49 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి రూ 6500 కోట్ల పెట్టుబడి సాయం**
- **వ్యవసాయానికి సహాయంగా రైతు భరోసా కేంద్రాలు - 10641**
- **గిట్టుబాటు ధర కోసం రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి**

- ప్రస్తుత ఖరీఫ్‌లో లబ్ధి పొందే రైతు కుటుంబాల సంఖ్య 49,43,590కి పెరిగింది. ఇందులో రైతు భరోసా జనరల్ ఖాతాలు 46,28,767 కాగా చనిపోయిన కుటుంబాల నామినీలు 61,555 మంది, అన్ సీడెడ్ వెబ్‌ల్యాండ్ ఖాతాలు 1,58,949, అన్‌సీడెడ్ నాన్ వెబ్ ల్యాండ్ ఖాతాలు 53,076, ఎండోమెంట్ భూముల సాగుదారులు 623 మంది, అటవీ భూములను సాగు చేసుకుంటున్న కౌలుదారులు 40,620 మంది ఉన్నారు.

- డేటా బేస్ ఆధారంగా అర్హులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు. ఈ పథకం కింద రైతు కుటుంబాలకు రూ.13,500 మూడు విడతలుగా అందిస్తారు. మొత్తంగా ఈ ఏడాదికి ప్రస్తుతం తొలి విడతలో రూ.7,500 చొప్పున రూ.3,675 కోట్లు రైతుల ఖాతాలో జమ అవుతుంది.

- భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతుల కుటుంబాలకు కూడా రూ.13,500 సాయం అందుతుంది.

ఈ వర్గాలకు చెందిన కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి మొత్తాన్ని చెల్లిస్తుంది.

18వ తేదీ నుంచి విత్తనాల విక్రయం మొదలవుతున్న నేపథ్యంలో రైతులు కరోనా విపత్తుతో ఇబ్బంది పడకుండా 15 నుంచే నగదు జమను ప్రారంభించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్




- ఈ సంవత్సరం 18.5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద గత ప్రభుత్వ బకాయిలు రూ. 1880 కోట్లుతో సహ ప్రస్తుత ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ. 4200 కోట్లు
- పేద విద్యార్థులకు భోజన వసతి కొరకు ఏటా రూ. 20 వేలు సాయం.
- పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ. 15 వేలు సాయం.
- ఐటిఐ విద్యార్థులకు రూ. 10 వేలు సాయం.
- రెండు దశల్లో తల్లుల చేతికే దాదాపు 16 లక్షల మందికి రూ. 2300 కోట్లు వ్యయం

**రాజధాని వార్తలు, తాడేపల్లి :**

**పేద విద్యార్థులకు ఊరట**

→ రాష్ట్రంలోని 16 లక్షల మందికి పైగా పేద విద్యార్థులకు ప్రయోజనం కలిగించేందుకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే సోమవారం ఈ నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు.

→ రాష్ట్రంలోని పేద విద్యార్థులు చదువుకోడానికి ఏమాత్రం ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

→ గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం సూర్తిని నీరుగార్చింది. పలు ఆంక్షలు, నిబంధనలను పెట్టి ఈ పథకం కింద కోత విధించింది. దాంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి మిగిలిన మొత్తాన్ని బలవంతంగా వసూలు చేసేవి.

→ గత చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఉండేది. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యకు ముగింపు పలికింది.

→ విద్యార్థుల ఫీజు ఎంత అయితే అంత మొత్తాన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లిస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

→ అందుకు అనుగుణంగానే వచ్చే సోమవారం ఆ మేరకు నిధులను విడుదల చేయనున్నారు. ప్రతి త్రైమాసికానికి (మూడు నెలలు) సంబంధించిన మొత్తాన్ని ఇకపై తల్లుల ఖాతాల్లో జమ చేస్తారు. వారు కళాశాలలకు ఆ మొత్తాన్ని ఫీజుగా చెల్లిస్తారు. తద్వారా వారు పిల్లల చదువు సాగుతున్న తీరు తెలుసుకునే వీలుంటుంది.

## అమ్మ ఒడి

- బతుకులు మార్చే గుడి– అమ్మ ఒడి
- చిత్తూరులో ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్
- 1 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు వర్తింపు, రూ. 15 వేలు సాయం
- ఏటా దాదాపు రూ. 6500 కోట్లతో 43 లక్షల తల్లులకు తద్వారా 82 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
- నేరుగా తల్లులు లేదా సంరక్షకుల ఖాతాలకు నగదు బదిలీ
- మన బడి నాడు నేడు మొదటి దశలో 15715 పాఠశాలలకు రూపాయలు 3600 కోట్ల వ్యయం
- అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వర్తింపు
- జగనన్న గోరుముద్ద ద్వారా 36,34861 విద్యార్థులకు రూ. 1105 కోట్లతో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో విద్యాభోదనకు చర్యలు




**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రజా సంకల్పయాత్రలో తల్లులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అమ్మఒడి పథకానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ 'జగనన్న అమ్మఒడి'ని చిత్తూరు నగరంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, బడిబయట ఏ ఒక్క చిన్నారి ఉండకూడదనే గొప్ప లక్ష్యంతో.. పిల్లల్ని బడికి పంపే ప్రతి పేదతల్లికి అమ్మఒడి పథకంలో ఏటా రూ.15 వేల చొప్పున చేయూతనందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్ జగన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దానికి కార్యరూపమిస్తూ.. పిల్లల్ని బడికి పంపే దాదాపు 43 లక్షల మందికి పైగా తల్లులకు అమ్మఒడిలో లబ్ధి చేకూరుస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు.

**ఎక్కడ చదివించినా పథకం వర్తింపు**

అమ్మఒడి పథకంలో పిల్లల్ని బడికి పంపే ప్రతి తల్లి బ్యాంకు అకౌంట్‌లో ఏడాదికి రూ.15 వేలు నేరుగా జమచేస్తారు. ఈ పథకాన్ని ముందుగా 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టినా.. అనంతరం ఇంటర్ వరకు వర్తింపచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఎంత ఖర్చైనా ఫరవాలేదని.. పేద పిల్లల చదువుకు ఖర్చుచేసేందుకు వెనుకాడే ప్రసక్తే లేదన్న మాటల్ని చేతల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారు. 'జగనన్న అమ్మఒడి' పథకానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చుచేస్తోంది.

ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.6,500 కోట్లు కేటాయించారు. అన్ని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఈ పథకం వర్తింపచేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా పిల్లలను ఎక్కడ చదివించినా ఆ తల్లికి సాయం అందేలా పథకం అమలు చేస్తున్నారు.

**జాబితాలో పేరు లేకపోయినా.. అర్హులైతే లబ్ధి**

జాబితాలో తల్లులు/సంరక్షకుల పేర్లు లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో గ్రామ/వార్డు సచివాలయాల దృష్టికి, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల దృష్టికి తీసుకెళ్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తారు. ఎవరైనా సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందచేయకపోతే.. వారు ఆ పత్రాల్ని గ్రామ/వార్డు సచివాలయాలు, మండల విద్యాధికారుల దృష్టికి తీసుకెళితే.. వాటిని పరిశీలించి అర్హులైతే లబ్ధిదారులుగా గుర్తిస్తామని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది.

**నెరవేరుతున్న అమ్మఒడి ప్రయోజనం**

ప్రతి ఏడాది జనవరిలో నేరుగా పథకానికి ఎంపికైన అర్హులైన తల్లుల బ్యాంకు అకౌంట్లలో నగదును జమచేస్తారు. ఆర్థిక సమస్యలతో పిల్లలు మధ్యలోనే చదువు మానేయకుండా ఈ పథకం ఉపయోగపడనుంది. పేద కుటుంబంలోని ప్రతి పిల్లాడికి విద్య అందడం ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించగలుగుతాయి.

- మిగితా 5లో

# వైయస్ఆర్ ఆసరా




◆ వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం
◆ 90,37,254 మందికి పైగా మహిళల ఖాతాల్లోకి రూ.1400 కోట్లు జమ
◆ మహిళల రక్షణ కొరకు 18 దిశ పోలీస్ స్టేషన్‌లు, గ్రామాల్లో మహిళ పోలీస్ కూడా.

**రాజధాని వార్తలు, తాడేపల్లి :** పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక పక్క కరోనా వైరస్‌తో రాష్ట్ర ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది. మరో పక్క కేంద్రం నుంచి వచ్చే నిధులూ తగ్గిపోయాయి. ఇంకో పక్క పేదలను ఆదుకోవడానికి ఉచిత బియ్యం, కందిపప్పు పంపిణీతో పాటు పేద కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పొదుపు సంఘాల అక్క చెల్లమ్మలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు.

◆ ఇందులో భాగంగా వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని సీఎం వైయస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు.
◆ సెర్ప్, మెప్మాల పరిధిలోని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఉండే 8,78,874 పొదుపు సంఘాల ఖాతాల్లో సీఎఫ్ఎంఎస్ ద్వారా ఒకే విడతన డబ్బులు జమ అవుతాయి.
◆ 90,37,254 మహిళలు సభ్యులుగా ఉండే ఆయా సంఘాల ఖాతాల్లో రూ.1,400 కోట్లు ఒకే విడత జమ అవుతుంది. కాగా, ఇప్పటికే రుణాలపై వడ్డీ భారం ప్రభుత్వానిదేనని పొదుపు సంఘాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి లేఖ రాసిన విషయం తెలిసిందే.

# జలయజ్ఞం




**వైయస్ జగన్ యొక్క జలయజ్ఞం ప్రామిస్**

వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఒక గొప్ప ఉద్దేశ్యంతో జల యజ్ఞాన్ని ప్రారంభించారు. ఆయన పాలనలో నీటిపారుదల ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత లభించింది. దురదృష్టవశాత్తు, మహా నేతా ఆకస్మిక మరణం తరువాత కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.

**వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నవ రత్నలులోని జలయజ్ఞం ప్రామిస్**

పోలవరం, హంద్రినేవా, వేలుగోండ, వంషధర, గాలెరునగరి, ఉత్తరాంధ్రా సుజాత శ్రావంతితో సహా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా తన తండ్రి కలను నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేశాడు. 'నా తండ్రి, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలల నీటిపారుదల ప్రాజెక్టుల నెరవేర్పు. పోలవరం సహా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడం. ఇది నా 'జలయగ్నం' వాగ్దానం!

రైతుల అభ్యున్నతి కోసం తాను చేయగలిగినదంతా చేయాలని వైయస్ఆర్ ఎప్పుడూ భావించేవారు. ఒకేసారి రూ. 11 వేల కోట్ల విద్యుత్ బిల్లులను మాఫీ చేసి, ఉచిత విద్యుత్తును ఇచ్చి, నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించిన నాయకుడు ఆయన.

ఇప్పుడు, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను ముఖ్యమంత్రి జగన్ తీసుకున్నారు.

# పేదలందరికీ ఇళ్లు




● **వైయస్ఆర్ జయంతి జూలై 8న 29 లక్షల మందికి ఇళ్ళ స్థలాల పంపిణీ**
● **అక్కాచెలెమ్మల పేరున ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్**

● **వైయస్ఆర్ జగనన్న కాలనీలు**
● **పేదల ఇళ్లకు జగనన్న కాలనీలు** గా నామకరణం

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇళ్లు కట్టించే కాలనీలకు వైయస్ఆర్ జగనన్న కాలనీలు అని పేరు పెట్టారు. 'రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమమైన 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 25 లక్షల మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది.

సంతృప్త స్థాయిలో కులం, జాతి, మతంతో సంబంధం లేకుండా అర్హులందరికీ నివాస స్థల పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించనుంది. మిషన్ మోడ్‌లో స్థలాలు ఇచ్చి.. ఇళ్లు నిర్మించేందుకు విధివిధానాలు రూపొందించి అర్హులను ఎంపిక చేసింది.

**ఇళ్ల పట్టాల పంపిణీ వాయిదా**

కరోనా వైరస్‌ను నియంత్రించడంలో భాగంగా లబ్ధిదారులు అందరికీ ఒకేసారి కాకుండా సోషల్ డిస్టెన్స్ మెయింటైన్ చేస్తూ, జాగ్రత్తలు తీసుకుని వారికి స్థలాలను చూపించాలని ఆదేశించారు.

● పేదలకు ఇస్తున్న ప్లాట్లు, వాటిని అభివృద్ధి చేసిన తీరును సవివరంగా అర్హులకు తెలియజెప్పాలి.
● ప్లాట్లను ముందుగానే అలాట్ చేస్తూ లాటరీ ప్రక్రియ పూర్తి చేయాలి.
● వారి వారి ప్లాట్ల వద్ద లబ్ధిదారులను నిలుచోబెట్టి ఫొటో తీయాలి. జియో ట్యాగింగ్ చేయాలి.
● నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం కేటాయించాలి.

# ఆరోగ్యశ్రీ

**ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి మార్గదర్శకాలు**

వార్షిక ఆదాయం రూ.5లక్షల వరకు ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది. అలాగే అన్ని రకాల బియ్యం కార్డు కలిగిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది కానీ.. కొన్ని నిబంధనులను విధించారు.

● రూ. 1000 కి మించిన వైద్య ఖర్చులు ఆరోగ్య శ్రీ పరిధిలోకి.
● గత ప్రభుత్వ బకాయిలు రూ.680 కోట్ల చెల్లింపు
● చెన్నై బెంగుళూరు హైదరాబాద్ నగరాల్లో సైతం ఆరోగ్యశ్రీ పథకం క్రింద వైద్య సేవలు వర్తింపు
● ఆరోగ్య ఆసరాతో రోగులు కోలుకునే సమయంలో రోజుకు రూ.225 నెలకు రూ.5000 చోప్పున డాక్టర్‌ల సలహా మేరకు చెల్లింపు
● రూ.5 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి వర్తింపు.

● అన్ని రకాల బియ్యం కార్డులు ఉన్నవారు అర్హులు.
● వైఎస్సార్ పింఛన్, జగన్నన్న విద్యా, వసతి దీవేన కార్డుకు అర్హత ఉన్న కుటుంబాలు కూడా అర్హులు. ఇతర కుటుంబాలకు, ఈ క్రింది ప్రమాణాలు వర్తిస్తాయి.




● 12 ఎకరాల కన్నా తక్కువ తడి భూమి.. 35 ఎకరాల కన్నా తక్కువ పొడి భూమి ఉన్న భూ యజమానులు అర్హులు.
● తడి, పొడి భూములు కలిపి మొత్తం 35 ఎకరాల కన్నా తక్కువ ఉన్న వారందరూ అర్హులు . ● రూ.5 లక్షలోపు వార్షిక ఆదాయం ఉన్నవాళ్లు అర్హసులు.
● రూ.5 లక్షల వరకు ఆదాయపు పన్ను దాఖలు చేస్తున్న కుటుంబాలు అర్హులు.
● 3000 ఎస్ఎఫ్‌టీ (334 చదరపు Yds) కన్నా తక్కువ ప్రాంతానికి మున్సిపల్ ఆస్తి పన్ను చెల్లించే కుటుంబాలకు వర్తింపు.
● రూ.5 లక్షలోపు వార్షిక ఆదాయం ఉన్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు అర్హులు.
● ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న గౌరవ వేతనం ఆధారిత ఉద్యోగులు, ప్రైవేట్ రంగ ఉద్యోగులు అర్హులు.
● కుటుంబంలో ఒక కారు ఉన్నా వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం వర్తింపు.
● కుటుంబంలో ఒక కారు కన్నా ఎక్కువగా ఉంటే పథకానికి అనర్హులు.

# పింఛన్ల పెంపు

→ దివ్యాగులకు నెలకు రూ. 3000 వేలు
→ వితంతువులు, ఒంటరి మహిళలు నేలకు రూ. 2250
→ డయాలసీస్, తలసేమియా, మొదలకు వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. 10 వేలు
→ 50 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు దాదాపు రూ. 15 వేల కోట్ల పింఛన్‌ల పంపిణీ
→ గడప వద్దకే పింఛన్
→ ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు


**రాజధాని వార్తలు, అమరావతి :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ తూచా తప్పకుండా నెరవేర్చుతున్నారు. ఏదో ఎన్నికల నిర్వహణ ముందు ఇలా చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతల పించన్ పెంచడమే కాకుండా గడప వద్దకే పింఛన్ అందించి మనసున్న ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 59 లక్షలకు పైగా పింఛన్ లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఫిబ్రవరి నెల నుంచి ప్రారంభించిన విషయం తెలిసిందే. బయోమెట్రిక్ విధానం ద్వారా లబ్ధిదారుల వేలి ముద్రలు తీసుకున్న తర్వాత నగదు పంపిణీ చేస్తున్నారు. 60 లక్షల మందికి పైగా రూ. 1,384 కోట్ల పింఛన్



# వైస్సార్సీపీ ప్రభుత్వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


ఎన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్
అండ్ హాస్పిటల్
మంగళగిరి
08645-230101




డా. రహీమ్ బాషా
మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
8008685824, 8790227564
బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్
మందడం,గుంటూరు జిల్లా

అఫ్ మెటర్నటీ ఇ అండ్ టి
మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా. యం.ఎ రెహమాన్, యం.ఎస్
విజయవాడ
0866-2475087

ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
9493065718
(ఓపిడి)

ఏకలవ్య
ఐ ఎ ఎస్ అకాడమీ
విజయవాడ
6300181832




# సంక్షేమ క్యాలెండర్

ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలోనే
90% పూర్తి చేసి రాబోయే రోజులలో
ప్రణాళికతో క్యాలెండర్ ముందే చెప్పి
సంక్షేమంలో పెద్దపీట వేసి ముందుకు పోతున్న
ఏకైక నాయకుడు, మన ముఖ్యమంత్రి

## జగనన్న




\- సాక్షి సౌజన్యంతో



# వడివడిగా సంక్షేమ రథచక్రాలు



**వైఎస్సార్ వాహనమిత్ర**
ఆటో డ్రైవర్లకు
ఏటా రూ. 10,000/- చొప్పున
2,39,957 మంది
లబ్దిదారులకు చేయూత.



**వైఎస్సార్ నేతన్న నేస్తం**
నేతన్నలకు చేయూతగా
ఏటా రూ. 24,000/-
ఆర్థిక సాయం
81,703 కుటుంబాలకు



**వైఎస్సార్ మత్స్యకార భరోసా**
మత్స్యకారులకు ఆపన్న హస్తం
1,09,231 కుటుంబాలకు
ఏటా రూ. 10,000/-
ఆర్థిక సాయం



**వైఎస్సార్ లా నేస్తం**
యువ లాయర్లకు బాసటగా
నెలకు రూ. 5,000/- చొప్పున
2,012 మంది లబ్దిదారులకు
అందజేత.



**అగ్రిగోల్డ్ బాధితులకు సాయం**
3,34,160 మంది
లబ్దిదారులకు మొత్తం
రూ. 236.53 కోట్లు



**MSME లకు రీస్టార్ట్ ప్యాకేజి**
మొదటి విడత
450 కోట్లు చెల్లింపు
రెండవ విడత
508 కోట్లు వచ్చే నెలలో
5,251 సంస్థలకు



అర్చకులు, ఇమాములు,
మౌజంలు, పాస్టర్లకు
ఉపశమనంగా
ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున
77,290 మందికి ఆర్థిక సాయంగా
రూ. 37,71,00,000
అందించిన జగనన్న ప్రభుత్వం

# తీర్పు అమలును నిలిపేయండి

- ఎన్నికల కమిషనర్ 'ఆర్డినెన్స్' రద్దు తదనుగుణ జీఓలు కూడా..
- నిమ్మగడ్డ పదవీ కాలాన్ని పునరుద్ధరించండి
- పదవీకాలం ముగిసే వరకు అతన్ని కొనసాగనివ్వండి.. హైకోర్టు ధర్మాసనం తీర్పు
- తీర్పు అమలు నిలిపివేతకు ప్రభుత్వ పిటిషన్

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలాన్ని, సర్వీసు నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దుచేసింది. అలాగే, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. కనగరాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను కూడా రద్దుచేసింది. నిమ్మగడ్డ రమేశ్‌ను ఎన్నికల కమిషనర్‌గా పునరుద్ధరిస్తూ కూడా హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. పదవీ కాలం పూర్తయ్యే వరకు రమేశ్‌ను ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనివ్వాలని చెప్పింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సెక్షన్ 200 ప్రకారం నియమితులైన ఎన్నికల కమిషనర్ మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ల అన్ని ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ, ఓటర్ల జాబితా తయారీపై నియంత్రణ, మార్గదర్శకత్వం చేయజాలరని హైకోర్టు స్పష్టంచేసింది. అలాగే, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 2 (39), సెక్షన్ 2(40), సెక్షన్ 200లోని నిబంధనలను ప్రభుత్వం ఓసారి పున:పరిశీలన చేయాలని, వీటి విషయంలో రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పునిచ్చింది.

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్, తదనుగుణ జీఓలను సవాలుచేస్తూ నిమ్మగడ్డ రమేశ్, కామినేని శ్రీనివాస్, వడ్డే శోభనాద్రీశ్వరరావులతో పాటు మరికొందరు వేర్వేరుగా 13 పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సీజే నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం 332 పేజీల తీర్పు వెలువరించింది. ఈ ఆర్డినెన్స్, జీఓలు రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగాలేవని పేర్కొంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలం సర్వీసు నిబంధనల్లో భాగం కాదని.. ఆర్డినెన్స్ ద్వారా దానిని కుదించే అధికారం ప్రభుత్వానికి లేదని తేల్చిచెప్పింది. ఆర్డినెన్స్ తీసుకొచ్చేంత అత్యవసర పరిస్థితులేవీ లేవని.. ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిందని హైకోర్టు గుర్తుచేసింది.

ఆర్డినెన్స్ జారీచేసే అధికారం గవర్నర్‌కు ఉందని.. అయితే, ప్రస్తుత కేసులో జారీచేసిన ఆర్డినెన్స్ మాత్రం రాజ్యాంగానికి అనుగుణంగా లేదని ధర్మాసనం పేర్కొంది. సర్వీసు నిబంధనలు పదవీ కాలాన్ని నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వానికి ఉందని హైకోర్టు స్పష్టంచేసింది. అయితే,ఎస్ఈసీ నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలు, అర్హతలను నిర్ణయించి మంత్రిమండలి సిఫార్సుల మేరకు ఆర్డినెన్స్ ద్వారా నియమించే అధికారం రాష్ట్ర శాసన వ్యవస్థకు లేదని చెప్పింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించే విచాక్షణాధికారం రాజ్యాంగంలోని అధికరణ 243కే (1) ప్రకారం గవర్నర్‌కు ఉందని తెలిపింది.

**సుప్రీంకోర్టుకెళ్తాం.. తీర్పు అమలును నిలిపేయండి**

ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టును



ఆశ్రయించేందుకు వీలుగా ఈ తీర్పు అమలును నిలిపేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనం ముందు ఓ అనుబంధ పిటిషన్ దాఖలు చేసింది. ఈ తీర్పు అమలును నిలుపుదల చేయని పక్షంలో తమ న్యాయ ప్రయోజనాలు దెబ్బతింటాయని ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా ధర్మాసనం ఈ తీర్పు వెలువరించిన వెంటనే, తీర్పు అమలుపై స్టే గురించి అడ్వకేట్ జనరల్ ప్రసావించేందుకు సిద్ధమవుతుండగా, వెబ్ కాన్ఫరెన్స్ కనెక్షన్ కట్ అయిందని తెలిపింది. ఈలోపు ధర్మాసనం తన కోర్టు ప్రొసీడింగ్స్‌ను ముగించిందని పేర్కొంది. సీపీసీ నిబంధనల ప్రకారం తీర్పు అమలుపై స్టే విధించే అధికారం న్యాయస్థానానికి ఉందని ప్రభుత్వం తెలిపింది. ఈ పిటిషన్‌ను ధర్మాసనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

**ఎస్ఈసీగా రమేష్‌కుమార్ బాధ్యతలు**


రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా తాను తిరిగి బాధ్యతల్లో చేరినట్లు పేర్కొంటూ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హోదాలో శుక్రవారం సాయంత్రం సర్కులర్ జారీ చేశారు.

# చంద్రబాబు వచ్చారు.. వెళ్లారు

- మళ్లీ హైదరాబాద్ వెళ్లిపోయిన టీడీపీ అధినేత

**రాజధాని వార్తలు, అమరావతి :** హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి వచ్చేందుకు నానా హడావుడి చేసిన చంద్రబాబు రెండ్రోజులు కూడా గడవకుండానే తిరిగి వెళ్లిపోయారు. ఉండవల్లి నుంచి శుక్రవారం మధ్యాహ్నం ఆయన రోడ్డు మార్గంలో హైదరాబాద్ వెళ్లారు. ఈ నెల 25న ఎల్‌జీ పాలిమర్స్ మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు రాష్ట్రానికి వచ్చేందుకు చంద్రబాబు డీజీపీ అనుమతి కోరారు.

ప్రతిపక్ష నేత కావడంతో ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన రాష్ట్రానికి వచ్చేందుకు డీజీపీ అనుమతిచ్చారు. కానీ, ఆ రోజు రాష్ట్రంలో ప్రారంభం కావాల్సిన విమాన ప్రయాణాలన్నీ రద్దుకావడంతో బాబు విశాఖకు వెళ్లకుండా రోడ్డు మార్గంలో విజయవాడ చేరుకున్నారు. వచ్చిన తర్వాతైనా విశాఖ వెళ్లే అవకాశం ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు. రెండ్రోజులపాటు ఆన్‌లైన్‌లో మహానాడు నిర్వహించారు. అది



ముగిసిన తర్వాతైనా విశాఖ వెళ్తారని పార్టీ నాయకులు భావించారు. కానీ, అనూహ్యంగా అది ముగిసిన మర్నాడే చంద్రబాబు సైలెంట్‌గా హైదరాబాద్ వెళ్లిపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది.

# జీడీపీ వృద్ధి 5 శాతానికి పుంజుకుంటుంది

**ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు**

**ముంబై :** దేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2020-21) 5 శాతం క్షీణతను చవిచూస్తుందని.. అయితే 2021-22లో తిరిగి 5 శాతం వృద్ధి రేటుకు పుంజుకుంటుందని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. తన అంచనాలకు మద్దతునిచ్చే అంశాలను తెలియజేస్తూ.. "ఇది సహజ విపత్తు కాదు. మన పరిశ్రమలు ఇప్పటికీ అలాగే నిలిచి ఉన్నాయి. మన మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థలు పనిచేస్తూనే ఉన్నాయి" అని సుబ్బారావు వివరించారు. భారత జీడీపీ వృద్ధి రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనస్ 5 శాతానికి క్షీణిస్తుందంటూ క్రిసిల్, ఫిచ్ రేటింగ్ సంస్థలు అంచనాలు వ్యక్తీకరించిన విషయం తెలిసిందే.

సుబ్బారావు అంచనాలు కూడా వీటికి పోలికగానే ఉండడం గమనార్హం. 'భారత ఆర్థిక వ్యవస్థ.. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడం' అనే అంశంపై ఓ బిజినెస్ స్కూల్ నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వెబినార్ ద్వారా దువ్వూరి సుబ్బారావు ప్రసంగించారు. వృద్ధి వేగం గా క్షీణించడం అన్నది సర్దుబాటులో భాగమే నన్నారు. మనవంటి పేదదేశానికి ఎంతో ఇబ్బంది కరమన్నారు. అయితే, వ్యవసాయ ఉత్పత్తి భారీగా ఉండడం, విదేశీ వాణిజ్యం స్థిరంగా ఉండడం అన్న వి మన ఆర్థిక వ్యవస్థకు మద్దతునిచ్చేవిగా పేర్కొన్నారు. ప్రభుత్వానికి ద్రవ్యపరిమితుల నేపథ్యంలో రూ. 20లక్షల కోట్ల ప్యాకేజీ ప్రకటించిన విధానం బాగుందన్నారు. అదనంగా రుణాలను తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు.

**5-6 శాతం వృద్ధి సాధ్యమే: అహ్లువాలియా**

ప్రణాళికాసంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ మాంటెక్‌సింగ్ అహ్లువాలియా సైతం 2020-21లో 5-6 వృద్ధి రేటు సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన కూడా మాట్లాడారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీవ్ర మాంద్యాన్ని చవిచూడనున్నట్టు చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పన్ను సంస్కరణలు వెంటనే తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

# మనకూ.. వైటల్ వెంటిలేటర్లు!

**మూడు భారతీయ కంపెనీలకు నాసా అనుమతి**

నాసా అభివృద్ధి చేసిన వైటల్ వెంటిలేటర్‌ను తయారు చేయడానికి మూడు భారతీయ కంపెనీలు లైసెన్సులు పొందాయి. కోవిడ్-19 రోగులకు క్లిష్టమైన పరిస్థితుల్లో చికిత్సనందించే ఈ వెంటిలేటర్లను తయారు చేసేందుకు ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఫ్రాగ్ లిమిటెడ్, మేధా సర్వ్ డ్రైవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు అనుమతి పొందినట్లు నాసా ఒక ప్రకటనలో తెలిపింది. ఇండియన్ కంపెనీలతోపాటు మరో 18 కంపెనీలకు ఈ అనుమతి లభించింది. వీటిలో 8 అమెరికన్ కంపెనీలు, 3 బ్రెజిలియన్ కంపెనీలు కూడా ఈ అనుమతులు పొందినట్లు నాసా వెల్లడించింది.

నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్(నాసా) క్యాలీఫోర్నియాలోని జెట్ ప్రపల్షన్ ల్యాబొరేటరీ(జేపీఎల్)లో ప్రత్యేకమైన వెంటిలేటర్లను అభివృద్ధి చేసింది. జేపీఎల్ ఇంజినీర్లు కరోనా రోగులకు సమర్థవంతంగా చికిత్సనందించే వైటల్ అనే వెంటిలేటర్‌ను రూపొందిచారు. అత్యవసర పరిస్థితులో ఈ



వెంటిలేటర్‌ను వాడేందుకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ ఏప్రిల్ 30న ఆమోదం తెలిపింది. డాక్టర్లు, మెడికల్ పరికరాల తయారీదారులను సంప్రదించి నాసా ఈ వైటల్‌ను అభివృద్ధి చేసింది. సంప్రదాయ వెంటిలేటర్ల కంటే అతితక్కువ వ్యయంతో వీటిని తయారు చేయవచ్చని నాసా పేర్కొంది. సాధారణ వెంటిలేటర్ తయారిలో వాడే పరికరాలలో 7 వంతు మాత్రమే వినియోగించి ఈ వైటల్ వెంటిలేటర్‌ను తయారు చేసినట్లు తెలియచేసింది. అయితే ఇది సమర్థవంతంగా పనిచేస్తుండడంతో అధిక మొత్తంలో వీటిని తయారు చేసేందుకు వివిధ కంపెనీలకు నాసా అనుమతులను మంజూరు చేస్తోంది.

# బీమా రంగంలో కొత్తగా 5వేల ఉద్యోగాలు!

- లాక్‌డౌన్ అనంతరం ఊపందుకోనున్న నియామకాలు

జూన్ త్రైమాసికంలో వివిధ ఇన్స్యూరెన్స్ కంపెనీలు దాదాపు ఐదు వేల మందిని కొత్తగా నియమించుకోనున్నాయి. లాక్‌డౌన్ అనంతరం వ్యాపారం ఊపందుకుంటుందన్న అంచనాలతో అటు లైఫ్, ఇటు జనరల్ బీమా సంస్థలు నియామకాలకు సై అంటున్నాయి. ఈ త్రైమాసికంలో దాదాపు 1500 మందిని నియమించుకోవాలని పీఎన్‌బీ మెట్‌లైఫ్ సిద్ధమవుతోంది. ఏడాది చివరకు ఈ నియామకాలను 3వేలకు పెంచుకోవాలని భావిస్తోంది. కెనరా హెచ్‌ఎస్‌బీసీ, ఓబీసీ లైఫ్ సంస్థలు చెరో వెయ్యిమందిని నియమించుకునే యత్నాల్లో ఉన్నాయి. టాటా ఏఐజీసంస్థ సైతం కొత్తగా వెయ్యిమందిని, టాటా ఏఐఏ లైఫ్ కొత్తగా 500 మందిని నియమించుకునే ప్రణాళికలో ఉన్నాయి. ఇప్పటికే 300 నియామకాలు చేపట్టిన రిలయన్స్ నిప్పన్ లైఫ్ మరో 400 మందిని రిక్రూట్ చేసుకునేందుకు తయార్రైంది.

కరోనా సంక్షోభానంతరం బీమా తీసుకునేవాళ్లు పెరుగుతారని కంపెనీలు భావించి తదనుగుణంగా నియామకాలు చేపడుతున్నాయని టీమ్‌లీజ్ రిక్రూటింగ్ సంస్థ అధిపతి అజయ్ షా అభిప్రాయపడ్డారు. దీనికితోడు ఈ రంగంలో చోటుచేసుకున్న కొత్త కలయికలు, విలీనాలతో ఉద్యోగాలు పెరగనున్నాయన్నారు. లాక్‌డౌన్ అనంతరం తిరిగి ఎకానమీలో వ్యాపార కార్యకలాపాలు ఆరంభమై, వేతన జీవులకు సమయానికి జీతాలు వచ్చే పరిస్థితులు నెలకొంటే ముందుగా బీమా ఉత్పత్తుల వైపు చూస్తారని ఎక్కువమంది ఇన్స్యూరెన్స్ నిపుణులు భావిస్తున్నారు. ప్రజలకు తమ ఆరోగ్యాలు, తమవారి జీవితాలపై శ్రద్ధ పెరగడం బీమా రంగం మరింత దూసుకుపోయేందుకు దోహదం చేస్తాయంటున్నారు.

# కరోనా ప్రభావమే ఎక్కువ..

- రియల్టీ రంగానికి రూ. 25 వేల కోట్లు కేటాయించాలి
- రుణ పునర్‌వ్యవస్థీకరణ, వడ్డీ రేట్లను తగ్గించాలి
- ప్రధాని మోదీకి క్రెడాయ్ లేఖ



**హైదరాబాద్ :** 2008లో సంభవించిన ఆర్థిక సంక్షోభం కంటే కరోనా ప్రభావం అత్యంత తీవ్రంగా ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలిపింది. కరోనా కంటే ముందు నుంచే ప్రతికూలంలో ఉన్న రియల్టీ రంగాన్ని కరోనా మరింత ముంచేసిందని పేర్కొంది. తీవ్రంగా నష్టపోయిన రియల్ ఎస్టేట్ రంగాన్ని రుణ పునర్‌వ్యవస్థీకరణ, వడ్డీ రేట్ల తగ్గింపు వంటి చర్యలతో ఆదుకోవాలని ఈ మేరకు క్రెడాయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది.

అర్ధంతరంగా నిలిచిపోయిన గృహ నిర్మాణ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తక్షణమే రూ. 25 వేల కోట్ల నిధులను విడుదల చేయాలని లేఖలో కోరింది."వ్యవసాయం తర్వాత అతిపెద్ద ఉద్యోగ అవకాశాలు కల్పించేది రియల్టీ రంగమేనని, స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ)లోనూ రియల్టీకి సింహ భాగం వాటా ఉందని, అలాంటి రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రియల్టీ మీద ఆధారపడి సిమెంట్, స్టీల్, రంగుల వంటి సుమారు 250 అనుబంధ రంగాలున్నాయని" లేఖలో సభ్యులు పేర్కొన్నారు. నగదు లభ్యత, ఇసుక, స్టీల్, సిమెంట్ వంటి నిర్మాణ సామగ్రి కొరత వంటివి ప్రధాన సవాళ్లుగా మారాయని చెప్పారు.

**లేఖలోని ప్రధానాంశాలివే..**

- 2008లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఎలాగైతే వన్‌టైమ్ రీస్ట్రక్చరింగ్ స్కీమ్ అమలు చేసిందో.. అలాగే ఇప్పుడు కూడా తీసుకురావాలని, అన్ని బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు అమలు చేయాలి. 2019 డిసెంబర్ 31 నాటికి ఉన్న అన్ని రియల్టీ రుణ ఖాతాలను పునర్‌వ్యవస్థీకరించాలి.
- అన్ని బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు), హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలు (హెచ్‌ఎఫ్‌సీలు) ఎలాంటి అదనపు సెక్యూరిటీ లేకుండా ప్రస్తుతం ఉన్న అడ్వాన్స్‌లలో 20 శాతానికి సమానమైన అదనపు రుణాన్ని అందించాలి. అలాగే సంబంధిత ప్రాజెక్టును ఎన్‌పీఏగా పరిగణించకూడదు.
- కరోనా ప్రభావం తగ్గేవరకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు జరిమానాల మీద వసూలు చేసే వడ్డీలను ఏడాది పాటు నిలిపివేయాలి. ఏడాది కంటే ఎక్కువ కాలం ఉన్న నివాస ఆస్తులకు మూలధన లాభాల పన్ను ఉండకూడదు.
- గృహ నిర్మాణ డిమాండ్‌ను పునరుద్ధరించడానికి కొత్త గృహాల మీద వడ్డీ రేటును గరిష్ఠంగా 5%కి తగ్గించాలి. అలాగే నెలవారీ వాయిదా (ఈఎంఐ) వడ్డీ రాయితీని మరొక ఐదేళ్ల పాటు పొడిగించాలి. సెక్షన్-24 కింద గృహ రుణం మీద వడ్డీ మినహాయింపును రూ. 10 లక్షలకు పెంచాలి.
- నిర్మాణంలోని ప్రాజెక్టులలో కొనుగోలుదారుల తరుపున డెవలపర్లు చెల్లించే ఈఎంఐ సబ్‌వెన్షన్ స్కీమ్‌ను తిరిగి ప్రారంభించాలని ఎన్‌హెచ్‌బీ, ఆర్‌బీఐలను కోరింది.

# ఇక ఇంటి వద్దకే పెట్రోల్,సీఎన్‌జీ

- పెట్రోల్, సీఎన్‌జీ ఇంటి వద్దకే : పెట్రోలియం మంత్రి
- ఇప్పటికే డీజిల్ డోర్ డెలివరీ





**న్యూఢిల్లీ :** వాహనదారులకు ఊరటనిచ్చేలా పెట్రోలు కూడా ఇకపై డోర్ డెలివరీ కానుంది. ప్రజల సహాయార్థం పెట్రోల్ సీఎన్‌జీని ఇంటివద్దకే పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు చమురు కంపెనీలకు త్వరలోనే అనుమతినివ్వనుంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్నలాక్‌డౌన్ ఆంక్షల నేపథ్యంలో త్వరలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నామని పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిన్న (శుక్రవారం) తెలిపారు.

డీజిల్‌ను ఇంటి వద్దకే డెలివరీ చేయడాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించగా, పెట్రోల్, సీఎన్‌జీలను కూడా కస్టమర్ల ఆర్డర్‌పై వారి ఇంటికే తీసుకెళ్లి అందించే ప్రతిపాదన ఉన్నట్టు అన్ని రకాల ఇంధనాలు.. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ ఒకే చోట లభించే విధంగా నూతన ఇంధన రిటైల్ నమూనాను తీసుకొచ్చే ఆలోచనతో ఉన్నట్టు మంత్రి చెప్పారు.

దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల పరిధిలో 56 నూతన సీఎన్‌జీ స్టేషన్లను ప్రారంభించే కార్యక్రమం శుక్రవారం ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో వినియోగదారులు ఇంటి వద్దకే ఇంధనాలను తెప్పించుకునే సౌలభ్యం అందుబాటులోకి వస్తుందన్నారు. 2018 సెప్టెంబర్ నుంచే ఎంపిక చేసిన కొన్ని పట్టణ ప్రాంతాల్లో డీజిల్‌ను మొబైల్ వ్యాన్ ద్వారా ఐవోసీ డెలివరీ చేస్తోంది. అయితే, పెట్రోల్, సీఎన్‌జీలకు మండే స్వభావం ఎక్కువ కనుక వీటి డోర్ డెలివరీలో మరిన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

కాగా భారతదేశంలోని అతిపెద్ద ఇంధన రిటైలర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ) 2018లో భారతదేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో మొబైల్ వ్యాన్ ద్వారా డీజిల్‌ను ఇంటికి పంపిణీ చేయడం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు కొనుగోలుదారు ఇండియాలో కరోనా కారణంగా డిమాండ్ భారీగా పడిపోయింది. ఇంధన వినియోగం ఏప్రిల్‌లో దాదాపు 70 శాతం తగ్గింది. మరోవైపు రతన్ టాటా నేతృత్వంలోని టాటా గ్రూప్ మద్దతుతో ఇండియన్ స్టార్టప్ రెపోస్ ఎనర్జీ, మొబైల్ పెట్రోల్ పంపుల సాయంతో ఇంటి వద్దకే పెట్రోలు అందించనున్నామని ఇటీవల ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి 3,200 మొబైల్ పెట్రోల్ పంపులను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పూణేకు చెందిన సంస్థ





**నూతక్కిగ్రామంలో గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ క్రీ.శ శ్రీమతి కొత్తపల్లి కోటేశ్వరమ్మ గారి జ్ఞాపకార్థం నూతక్కిగ్రామంలో దళిత వాడకు చెందిన వికలాంగులకు, వితంతువులు, ఒంటరి మహిళలు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 60 మందికి పైగా 10 కేజీల చొప్పున బియ్యం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి స్పెషల్ ఆఫీసర్ ఈవో పీఆర్ఓ రామవత్తు శ్రీనివాస్‌రావు, నూతక్కి పీహెచ్ మెడికల్ ఆఫీసర్ ఆర్ దుర్గ శైలజా గ్రామ పంచాయతీ సెక్రరీంటి పీవీవీ సత్యనారయణ, సీఐటియు నాయకులు యం.భాగ్యరాజు, శ్రీమతి కొత్తపల్లి కొటేశ్వరమ్మ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.**

